క్లుప్తంగా

హుండీ ఆదాయం రూ.3.21 లక్షలు

భువనగిరి : పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. జూలై 5నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు సుమారు 85 రోజులకు గాను రూ.3,21,143 ఆదాయం సమకూరినట్లు ఈఓ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు సుమతి, పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, శ్రీను, జూనియర్ అసిస్టెంట్ వీరయ్య, గోపి, సిబ్బంది నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

'చేనేత మిత్ర' వర్తింపజేయాలి

ఆత్మకూరు(ఎం): జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత మిత్ర పథకం వర్తింపజేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీ చేనేత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత మిత్ర ఆర్థికసాయం బ్యాంకు ఖాతాల్లో జమకాలేదన్నారు. ఆయన వెంట చేనేత సంఘం నాయకులు సుల్తాన్ పురుషోత్తం, నోముల యాదగిరి, రచ్చ గోవర్ధన్, ఎలగందుల మహేష్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, డాక్టర్ అంబటి రాజు, డాక్టర్ వంగ శ్రీనువాస్, రచ్చ భిక్షపతి, గుర్రం నర్సింహ ఉన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 2, 3 తేదీల్లో మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో నిర్వహించనున్న సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూరుగు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్ , చీరిక సంజీవరెడ్డి, కొండె శ్రీశైలం, చెన్నబోయిన వెంకటేష్ , బోయ యాదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో శ్రీ విద్యానికేతన్ బజార్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం వార్డు కౌన్సిలర్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్‌చక్రవర్తి, మొరిగాల వెంకన్న, రాజు, శ్రీనివాస్, మహంకాళి, అశోక్, యాదయ్య, నర్సింహ, గోపాల్‌దాస్ భిక్షం పాల్గొన్నారు.

'ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి'

మోత్కూరు : మండలంలోని పనకబండలో డైమండ్ చికెన్ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో యూనియన్ ఏర్పాటు చేశామని పరిశ్రమ యాజమాన్యం తమను వేధింపులకు గురి చేస్తుందని ఎంప్లాయిస్, లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఉప్పల నర్సయ్య, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కంపెనీ ఇన్‌చార్జ్ రాజమౌళి, సూపర్‌వైజర్ మోహన్ తమపై కక్షగట్టి కొందరు వ్యక్తుల ద్వారా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఉద్యోగం మానేసేలా ఐదు మంది సూపర్‌వైజర్లను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారని, తమ అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, పోలీస్ కేసులు బనాయింపజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులకు పాల్పడేది లేదన్నారు. వారి వెంట యూనియన్ ప్రతినిధులు ధర్మయ్య, మధు, యాసిన్, సురేష్, గణేష్, సందీప్, శ్రీరాములు, చంద్రయ్య, రాకేష్‌రెడ్డి, బీరయ్య, అంజయ్య తదితరులు ఉన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని అర్హతలున్న ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. గత ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎం.ఎ ఎజాజ్, కొండ్రాజ వెంకటేశ్వర్లు, కట్టెగొమ్ముల సాగర్‌రెడ్డి, నీలం పద్మ, శ్రీనివాస్‌రెడ్డి, జైనుద్దీన్, కలకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

చౌటుప్పల్ : ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ కేంద్రంలోని బీసీకాలనీలోని ప్రాథమిక పాఠశాల, కాలనీలోని వీధుల్లో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ, పాఠశాల హెచ్‌ఎం పుష్పలత, ఆర్పీ హైమావతి, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేష్ పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల ర్యాలీ

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన విద్యార్థులు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా విద్యానగర్‌కాలనీలో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.విష్ణుకుమార్, చైర్మన్ బత్తుల శంకర్, సెక్రటరీ రాజశేఖర్, ప్రతినిధులు కె.లింగస్వామి, దుర్గయ్య, శ్రీనివాసులు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ద్వారా హెచ్‌ఎండీఏ నిధులను తీసుకొస్తానన్నారు. ఈ నెల 6 నుంచి 10 తేదీలోపు ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున మిగిలిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున అంగన్‌వాడీ పిల్లలకు ఇబ్బందులు కలుగకుండా సర్పంచ్‌లు, పంచాయతీకార్యదర్శులు చొరవ తీసుకుని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీడీఓ బాలశంకర్, పీఏసీఎస్ చైర్మన్‌లు కందాడి భూపాల్‌రెడ్డి, అందెల లింగంయాదవ్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఆయా శాఖల ఏఈలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ కోసం కృషి చేస్తా

భూదాన్‌పోచంపల్లి : చేనేతకార్మికుల రుణమాఫీ కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని చేనేత డైహౌజ్‌లో చేనేత సహకార సంఘం 67వ వార్షిక, 65వ సర్వసభ్య సాధారణ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 2న నల్లగొండలో చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్ గుంట మగ్గాల స్థానంలో ఫ్రేమ్‌మగ్గాలను అందజేసే చేనేత మగ్గం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. పోచంపల్లి హ్యాండ్లూమ్‌పార్కును త్వరలో వినియోగంలోకి తీసుకొచ్చి స్థానికంగా ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. అనంతరం అనంతరం జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న 13 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.1.50 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చేనేత సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని చేనేత సెల్ నియోజకవర్గ కన్వీనర్ అంకం పాండు, చేనేత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీశైలం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలపై అధికారులను నిలదీసిన సంఘటనలో ముగ్గురు చేనేత కార్మికులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని చేనేత నాయకులు చింతకింది రమేశ్ కోరారు. చేనేత సహకార సంఘంలో ఉన్న రూ.73లక్షల క్యాష్ క్రెడిట్‌ను మాఫీ చేయాలని దుద్యాల పాపయ్య కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, సంఘం పర్సన్ ఇంచార్జ్ ప్రసాద్, చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, కౌన్సిలర్ కర్నాటి రవి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్, జల్ది నర్సింహ, మేనేజర్ రుద్ర అంజనేయులు, చేనేత నాయకులు కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రాంత అభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



పురపాలక నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్ : ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.3కోట్లతో నిర్మించనున్న పురపాలక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఐదున్నర కోట్ల రూపాయలు మంజూరు చేపిస్తే కావాలనే ప్రతిపక్ష నాయకులు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రైల్వే భూ నిర్వాసితులకు ప్లాట్లకు పట్టాలు ఇచ్చి స్థలం విలువకు మూడున్నర కోట్ల రూపాయలు అందించామన్నారు. మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులు జరగవని అనేక అపోహలు ఉండేవన్నారు. రాజకీయాలు చేయవద్దని ఆలేరు ప్రాంతం అభివృద్ధికి ప్రతిపక్ష నాయకులు కలిసి రావాలన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కలిసి రెండు సార్లు కలిసి వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, కౌన్సిలర్లు బేతిరాములు, దాసి నాగలక్ష్మిసంతోష్, మోర్తాల సునీతరమణారెడ్డి, జూకంటి శ్రీకాంత్, జ్యోతిప్రవీణ్, వైస్ చైర్మన్ పి.శ్రీనివాస్, డైరక్టర్లు పత్తి వెంకటేష్, కుండె సంపత్, ఆత్మ డైరక్టర్ జెల్లి నర్సింహులు, పంతం కృష్ణ, ఎుట్ల మల్లేషం, దాసి సంతోష్, బైరి మహేందర్, బొట్ల పరమేశ్వర్ పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

భూదాన్‌పోచంపల్లి : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె. మల్లారెడ్డి, కె. మధు, లీలావతి, ఎస్. జ్యోతి, శంభులింగారెడ్డి, టి. జ్యోతి, సత్యనారాయణ, ఎండీ అమీర్, హరిత, శ్రీనివాసులుతో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కె. రవికాంత్‌ను శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, కె. భూపాల్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, మన్నె పద్మారెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సామూహిక సీమంతం నిర్వహిస్తున్న సంక్షేమ అధికారిణి అన్నపూర్ణ, సీడీపీఓ రేకల స్వరాజ్యం

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ ఇన్‌చార్జ్ అధికారి అన్నపూర్ణ అన్నారు. పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం భువనగిరి ఐసీడీఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనతరం 45 మంది గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేకల స్వరాజ్యం, సూపర్‌వైజర్లు నర్మద, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గుండాల : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జలజకుమారి, సీడీపీఓ జోత్స్న, సర్పంచ్ చిందం వరలక్ష్మి, జిల్లా పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ఎండీ.రజాక్, బ్లాక్ కోఆర్డినేటర్ ఆశమ్, సూపర్‌వైజర్లు షమీమ్, యాకుపాషాభేగం, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం స్వర్ణ, భాగ్యలక్ష్మి, సునీత, పుష్ప, వాణి, స్వప్న, రేణుక, వీరలక్ష్మి పాల్గొన్నారు.

మోటకొండూర్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, స్వప్న, రాధిక, అనురాధ, పద్మ, రాణి, శోభ, వసంత, భాగ్య పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి అన్నారు. శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ధాన్యం గ్రేడింగ్ విషయంలో పారదర్శకతను పాటించాలన్నారు. మన ఊరు -మనబడికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వివిధ గ్రాంట్లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదని, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తీసుకు రావాలని, ఎన్నారం, అమ్మనబోలు రోడ్లకు మరమ్మతులు చేయాలని సభ్యులు కోరారు. సమావేశంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, గాదె పారిజాత, గోగు పద్మ సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, పిట్ట క్రిష్ణారెడ్డి, బందెల యాదయ్య, కడమంచి సంధ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాగిన సమావేశం

మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. 15మంది ఎంపీటీసీలకు గాను ఐదుగురు (ఎంపీపీతో కలిపి), 24మంది సర్పంచ్‌లకు గాను ఆరుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. వివిధశాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజయ్యారు.

హక్కుల సాధనకు పోరాడుతాం

ఆలేరురూరల్: జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని టీజేయూ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన ఆ సంఘం ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది జర్నలిస్టులే అన్నారు. కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు షానూర్‌బాబా అధ్యక్షతన జరిగిన మహాసభలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుడుదల నగేష్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పల్లెపాటి సత్యనారాయణ, సుదగాని హరిశంకర్‌గౌడ్, రవీందర్, టీజేయూ రాష్ట్ర కార్యదర్శి బింగి స్వామి, మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేష్, వెంకన్న నరేష్, వెంకటేష్, అంబిక, చంద్రకళ, పాల్గొన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

వలిగొండ : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో మండల స్థాయి అధికారులు గడిచిన మూడు మాసాల్లో చేసిన అభివృద్ధి నివేదికలను సభకు వివరిస్తున్న సందర్భంలో ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో అధికారులు నిర్లక్ష్య దోరణిని ప్రశ్నించి గ్రామ పంచాయతీల్లో పెండింగ్లో ఉన్న కరెంట్ బిల్లులకు నిధులు వచ్చేవరకు వెసులుబాటు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాటికి పద్మాఅనంతరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



భువనగిరి : మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

భువనగిరి : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, ఉదయగిరి విజయ్ కుమార్, నల్లమాసు సుమ వెంకటేశ్వర్లు, నాయకలుఉ బలరాం, వైజయంతి, ఉడుత భాస్కర్, ఎంగిలి లక్ష్మణ్, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

ఆత్మకూరు(ఎం): బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, ప్రవాస్ యోజన విస్తారక్ వేముల అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, రవీందర్, గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమారస్వామి, నాగం సత్తిరెడ్డి, బండి ఉప్పలయ్య, ఎడ్ల అనితాసతిరెడ్డి, పరుశరాములు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రాబోయే ఎన్నికల్లో బీజేపీ లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో మండల ప్రవాస్‌యోజన సమావేశం నిర్వహించారు. పట్టణశాఖ అధ్యక్షుడు దోర్నాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, చిక్క కృష్ణ, ఎన్నం శివకుమార్, సుశీల, నోముల గణేశ్, గంజి బస్వలింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, సీత లక్ష్మణ్, బాలరాజు, చెరుకు వెంకటేశం, రచ్చ శేఖర్, నరేందర్, ప్రభాకర్, సత్యం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్‌చేశారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లోనే అమలు చేయాలనే డిమాండ్‌తో అక్టోబర్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన జీపు జాతా శనివారం రామన్నపేటకు చేరింది. జనపాల అండాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్మల, నాగమణి, లలిత, కొమ్ము అంజమ్మ, సైద మ్మ, రాధిక, చైతన్య, పెంటయ్య, వెంకటేశం, హ న్మంత్, అంజయ్య, సోములు భాస్కర్, పాల్గొన్నారు.

అవకతవకలపై దర్యాప్తు చేయాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో బీసీ బంధు పథకం లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు శనివారం బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసినవారిలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితానర్సింహాచారి, ఉదయగిరి విజయ్‌కుమార్, రాజేష్, నల్లమాస సుమవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి



మాట్లాడుతున్న సట్టు తిరుమలేష్

యాదగిరిగుట్ట: రజకులకు అన్ని రాజకీయ పార్టీలు తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఆలేరు నియోజకవర్గ రజక సంఘం కన్వీనర్ సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం నియోజకవర్గ స్థాయి రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన నియోజకవర్గ స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సట్టు తిరుమలేష్, జాయింట్ కన్వీనర్‌గా సింగారం ఉప్పలయ్య, ప్రచార కార్యదర్శిగా గంధమల్ల కుమారులను ఎన్నుకున్నారు. మామిడాల నర్సింహులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎలిమినేటి బుచ్చయ్య, జూపల్లి నర్సింహులు, గిరిరాజు వెంకటయ్య, మొగిలి ఇస్తారి, జూపల్లి నగేష్, జంగయ్య, గంగారాజు రామకృష్ణ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న శ్రీకాంత్

మోత్కూరు : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ పాలకవర్గం సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బతుకమ్మ ఆడే స్థలంలో విద్యుత్ సదుపాయం కల్పించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కళ్యాణ్‌చక్రవర్తి, కారుపోతుల శిరీష, దబ్బెటి విజయ, గుర్రం కవిత, ఎర్రబెల్లి మల్లమ్మ, లెంకల సుజాత, మలిపెద్ది రజిత, వనం స్వామి, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు రజియాసుల్తానా, ఆనందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని మునిపంపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వేడిచేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది జ్వరంతో బాధపడుతున్న వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వనం హర్షిని, వైద్యాధికారి అశ్వినికుమార్, సూపర్‌వైజర్ గోపాలు అండాలు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

వలిగొండ : తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అరుణ జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని మొగిలిపాకలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన ముద్దసాని వెంకట్ రామ్ రెడ్డి, వారాల లచ్చయ్య, యాస బుగ్గ రామ్‌రెడ్డి వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బట్టిపెల్లి అరుణ, మద్దెల రాజయ్య,మామిడి వెంకట్ రెడ్డి, గోపాల్, రాజేశ్వర్, సతి రెడ్డి , నర్సింహ , జహంగీర్ ,రేష్మ , లలిత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

మోత్కూరు : నల్లగొండ జిల్లా కేంద్రంలోని డాన్‌బోస్కో కాలేజీలో జరిగిన 61వ స్కూల్ గేమ్స్ అండర్ 19 ఫుట్‌బాల్ విభాగంలో మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎస్.సాయికుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్ తెలిపారు. ఈ నెల 1, 2, 3 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పీఈటీ ఎస్.యాదయ్య తెలిపారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడేనికి వచ్చిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్‌గౌడ్, సర్పంచ్ సత్యం కారును శనివారం గ్రామ దళితులు అడ్డుకున్నారు. దళితబంధు పథకాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, నిజమైన అర్హులకు ఇవ్వడం లేదన్నారు. ముత్తిరెడ్డిగూడెంలో 90 దళిత కుటుంబాలు ఉండగా 8కుటుంబాలకు యూనిట్‌లు ఇచ్చారని, వారంతా ఆర్థికంగా ఉన్నవారేనన్నారు. దళితులందరికీ యూనిట్‌లు ఇవ్వాలని, లేకపోతే ఎవ్వరికీ ఇవ్వద్దన్నారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెంలో ఉన్న వాటర్ ప్లాంట్‌కు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి శనివారం రూ.20 వేల సొంత డబ్బులతో మరమ్మతులు చేయించారు.

వంద పడకల ఆస్పత్రికి మల్లు స్వరాజం పేరు పెట్టాలి

అడ్డగూడూరు : తుంగతుర్తిలోని వంద పడకల ఆస్పత్రికి మల్లు స్వరాజ్యం పేరు పెట్టాలని సీపీఎం మండల అధ్యక్షుడు బుర్ర అనిల్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఐలమల్లు నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

వలిగొండ : మండలకేంద్రం ఆవాస గ్రామంగా ఉన్న మల్లెపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ, రాజు , ఈతాప నరసింహ ,రేగు కొమరయ్య , రామచంద్రు, రాములు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహ ఆవిష్కరణకు రావాలని కోరుతూ ఆ గ్రామ పాలక వర్గ సభ్యులు శనివారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, బేజాడికుమార్, ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి, రామనాథం పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 19 మందికి జైలు

యాదగిరిగుట్ట : మద్యం సేవించి వాహనాలు నడిపిన 19 మందికి ఒక రోజు జైలు శిక్ష, రూ.2వేల చొప్పున జరిమానా విధిస్తూ ఆలేరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి తీర్పునిచ్చారు. మొత్తం 57 మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడగా ఇందులో 38మందికి రూ.2వేల చొప్పున జరిమానా, 19 మందికి ఒక రోజు జైలు, రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ లింగయ్య, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వైద్యాధికారి చింతకింది కాటంరాజు, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఎండీ.బాబాషరీఫ్, మల్లేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి శనివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పల్లె డాక్టర్ ఎడ్ల దివ్యశ్రీ, రాములమ్మ, కరుణ పాల్గొన్నారు.

ధోబీఘాట్ నిర్మాణ పనుల పరిశీలన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న మోడ్రన్ ధోబీఘాట్ పనులను శనివారం రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య పరిశీలించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి మైసయ్య, యాకయ్య, లక్ష్మయ్య, సతీష్, ఉప్పలయ్య, కృష్ణ, బి.సోమయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్

భువనగిరిరూరల్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోద శ్రీనివాస్ గౌడ్‌ను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడి నియామక పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బాలయ్య గౌడ్, నరేందర్ గౌడ్, సాయిలు గౌడ్ పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

భువనగిరిటౌన్ : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో శనివా రం మీలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసు అధికారులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఇర్షద్ ,అతికుర్ రహమాన్, కబీరుద్దీన్, హుసాముద్దీన్, కాజీమ్ అహ్మద్, గఫార్ చౌదరి, అమీరుద్దీన్, అతిక్ అహ్మద్, షుజావుద్దీన్,వలీబాబా పాల్గొన్నారు.

30పడకల ఆసుపత్రి మంజూరుపై హర్షం

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఆశీర్వాద సభలో మోత్కూరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్వరరెడ్డి, హరీశ్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పి.రమేష్, బి.కళ్యాణ్‌చక్రవర్తి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, దబ్బెటి శైలజ, జంగ శ్రీను, నాయకులు మర్రి అనిల్‌కుమార్, విక్రాంత్, మత్స్యగిరి, కడమంచి వస్తాద్, రఘుపతి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఆశీర్వాద సభలో మోత్కూరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం హర్షణీయమని మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నాలుగు మండలాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు.

బకాయిలు చెల్లించాలి

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారం కొనసాగింది. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చెవిలో పూలు పెట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ముంతాజ్ బేగం, జిన్న కృష్ణ , నిర్మల, సంధ్య, లక్ష్మి, స్వప్న, అనసూర్య, శ్యామ్, అండాలు, వాణి పాల్గొన్నారు.